

# సాక్షిబిళ్ళ

వివిన మూర్తి

శ్రీ శ్రీ శ్రీ శంక్రరావుగారు ఆకాశంలోకి చూశారు.

నీలాకాశంలో చందమామ వారికోసమే నిలబడినట్టున్నాడు. భూమిమ్మీద గాలి వారికోసమే వీస్తున్నట్టుంది. వారి కాళ్ళ దిగువగా నేలమీద కూర్చున్న జనం వారికోసమే వాదోపవాదాలు చేసుకుంటూ ఉన్నట్టున్నారు. వాళ్ళ ధ్వని అదోవిధమయిన సంగీతంలా ఉండి, వారికి సరికొత్తగా ఏదో పాత ఆనందాన్ని సృష్టిస్తున్నట్టున్నది.

పేదవాడి కడుపు బాధ, పెద్దవాడి పడక బాధ బాహ్య దృష్టికి వేరువేరుగా గోచరించినా స్థూల దృష్టికి ఒక్కటేననీ, అందువల్ల ప్రతివాడూ స్థూల దృష్టినే సంపాదించుకోవాలనీ చెప్పి చెప్పి, జనం అర్థం చేసుకోలేక పోతున్నందుకు విసుగెత్తి పోయిన మేధావిలా కూడా చంద్రుడు శంక్రరావుకు కనిపించాడు.

అలాంటి ఆనందం పొందుతున్నందుకు, అలాంటి వూహలు చేయగలుగుతున్నందుకు ఆయన క్షణకాలం మురిసిపోయారు.

ఇలా మురిసిపోతూ ఉండగా ఇంటిలోంచి సూడో మారు కబురువచ్చింది. పడి కట్టుకోమని.

జనానికి — తాళమనీ, వేచమనీ చెప్పించి వారు జనానాలోకి నడిచారు.

ఆయన వాలుకుర్చీ, అది కూర్చున్న ఎత్తరుగూ, ఆ ఎత్తరుగును మోస్తున్న ఇసుక భోషాణం లాంటి కొంపా, ఆ కొంపలో అనేక గదుల్లో నిలుచున్న సనాతన, అధునాతన బీరువాలూ, పడుకున్న పందిరి పట్టెమంచాలూ, ఆ పెద్ద పెద్ద మంచాల మీద తెల్ల తెల్ల దుప్పట్లూ, ఆ దుప్పట్లు పరిచిన పాలికాపులూ, ఆ పాలికాపులు ప్రస్తుతం కూర్చుని ఉన్న పశువుల కొట్టాలూ, ఆ కొట్టాంలో ఉన్న పశువులూ —ప్రతి ఒకటీ ఆయన పట్ల ఎంతో విధేయంగానూ, ఆయన జీవిత విజయాలను కీర్తిస్తున్న ఛత్రాజులుగానూ ఉండి శంక్రరావు మొహం ఎటు తిప్పినా ఏో కొత్త తృప్తిని కలిగిస్తున్నాయి.

''పొగాక్కాడలకీ, పొడుం డబ్బీలకీ గూడా బీరువాలు కట్టించేసుకున్నడు మా రాజు'' అని ఆయన గూర్చి జనం అనుకోడం కూడా ఉంది.

ఆ రోజు తగవు పరాకాష్ఠకి చేరింది.

''ఆళ్ళలో ఆళ్ళు ఇడదీసుకోలేని వాయాల్లు పెద్దోడి ముందడిపోనారు. యింకా నయ్యం! కోరుటు కెల్లిపోనేదు. ఎదవ గొడవ! ఇటు ఈడూ ఒగ్గడు. అటు ఆడూ తగ్గడు''

సూకరాజులు ఇలా అంటాడు.

''— నా బొట్టికి నాను తిండి యెట్ట లేకపోను! పువ్వులా పెంచుకొచ్చాను పుల్లలా చేసేసాడు! సితక బొడిసేసాడు! నాను కాపరానికి పంపనుగాక పంపను!''

అతనికి గాజుల మలారం ఉంది. ఎవరయినా అడిగితే—''సిన్నమడిసెక్కతో ఇంత కడుపు సెల్లుద్దా యేటి?'' అంటాడు. వూరూరా తిరిగి అమ్ముతాడు. లాభాలు గురించి కదిపితే — ''అంతా రద్దే! మిగిలితే మట్టి గాజుల్లోనే నాలుగు పయిసలు మిగుల్తాయి. ఖరీదైన గాజులు పట్నం యెల్లే పెద్దోలు కొనుక్కుంటారు. ఎప్పుడయినా వట్టుకొస్తే మువ్వంపయిమాడు బేరాలాడి లాబాలు గూబల్లో దోస్తారు'' అంటూ పెదాలు చప్పరించేస్తాడు.

సూకరాజు కూతురు బోరింగుమడిలో గడ్డిలా పెరగక పోయినా, యవ్వనంవల్ల నీరు కట్టిన కార్తీకతోటలా నిగనిగలాడుతోంది. ఆమె పేరు దనలచ్చిమి.

అప్పల్నర్సయ్య ఇలా అంటాడు—''ఆదొట్టి సోకుల మారి! నా నేటన్నాను? ఏటీ అన్లేదు! పెల్లంగదా అని బెల్లం ముక్కలాగే సూసుకున్నాను. ఏో మంచి లేదు! ఏో సెడ్డలేదు! ముసల్దిగదా మాయమ్మ! యేటంటది? ఏటీ అనదు! దానిమీద సివాలెక్కి పోతంది! ఎందుకంట? ఎందుకూ లేదు. సూసి నన్నాలల్లా సూసాను. కడుపులో యెట్టుకుని కాసినన్నాలల్లా కాసాను! పెద్దోడూ.. మంచీ సెడ్డా సూడాల్సినోడూ గదా! ఏటి సెయ్యాల! ఆడే నన్న నన్నంగా కూకలెయ్యాల! ఏటి సేసాడు? నానేదో దాన్ని సంపేసినట్టే పీందడిపోతన్నాడు.''

అతను నల్లగా, బలంగా ఉంటాడు. అతనికి రెండెడ్లూ, బండీ ఉన్నాయి. క్యారీలోంచి రాళ్ళు తోలుతుంటాడు. గానుగాటలు ముమ్మరంగా ఉన్నప్పుడు ఫాక్టరీకి చెరుకో, మార్కెట్‌కి బెల్లమూ తోలుతుంటాడు. కిట్టుబాటు ఎలా ఉందంటే— ''ఏం కిట్టుబాటు బాబూ! పాతంత్రంగా బండిగట్టి తిప్పుదారంటే పెతి రోజూ పనాడదు. ఎవుడో ఒకడి కాళ్ళట్టుకోకుండా దినం యెల్లదుగందా అని ... ఆ కంటాక్టరు అచ్చునాయుణ్ణి నమ్ముకుంటే ... పది రోజులు పని సూపిత్తాడు! రెండ్రోజులు 'సొంతపన్రా! ఏో పాలి బండిగట్టే' అంటాడు. నా కేమయినా భూముందా, పుట్టుందా? ఆ మూగ జీవాల తిండి నడపటానికే యేడ లేనిదీ అయిపొద్ది! ఆటి మీదే ఆధారమాయిరి!'' అనేస్తాడు.

''పోనీ దాన్నొగ్గెయ్యరా—'' అని అప్పల్నరసయ్యతో అంటే— ''ఏటి బాబయ్యా! అదేం మాట్క కొంపలు కలపాల గాని ఇడదీస్తారా? అసలు— ఎవరి ఆడాళ్ళు మాత్రం ఆ పాటి గొడవ లెట్టరు? ఆడదంటే ఒక సెణం ఇలా ఉంటది, ఒక సెణం అలా ఉంటది. దాని ముక్కుకి పగ్గా లేసినోడు మగాడు గాని...ఒగ్గీసినాడు మగాడా?'' అంటూ నిలేస్తాడు.

సూకరాజు ఆ మాటకే ఇరుసుకు పంపోతూ— ''ఏద్దువుగాన్రా...ఏద్దువుగాని!పగ్గాలయినా ఏద్దువుగాని ఉరయినా ఏద్దువుగాని! ఏదో— కావాల్సినోడివి! వూళ్ళో వూళ్ళో మడిసివి! నా బిడ్డ నా ఎదురుగా తిరుగుతాదీ—అన్న బెమలో పిల్లనిస్తే...దాన్ని సావ దన్నుతావా? సూస్తా వూరుకుందుకు...దాని బాబుని నానొక్కణ్ణి ఇంకా బతికే ఉన్నాన్రోయ్.''

''మా గొప్ప బాబువిలే! ఎదళ తిరుగుళ్ళు తిరుగుతా ఉన్న సెవత్కారిని— ఎదవేసాలెయ్యొద్దని నాలుగు అందుకోక— నా మీద సూపిత్తన్నావా పవురసం?''

మాటకి మాట తెగులు. నీటికి నాచు తెగులు. ఇద్దరూ ఆ రోజు కలబడి పోయారు. చుట్టూ ఉన్నవాళ్ళు ''ఇది వూరా, అడివా? ఎందుకలా కొట్టుకు సస్తారు? నెయ్యీ, అన్నం తిన్న మారాజుని ఎవుర్నడిగినా నాయెం సెపుతారు గదా!'' అంటూ విడదీసారు. గొంతు నొక్కి పట్టుకున్నాక గూడా తోకతో ఎగురుతున్న నాగు పాముల్లా ఇద్దరూ కొంత సేపు గింజుకున్నారు! అలా ఆ తగువు శంక్రరావు లోగిలి ముందుకి చేరింది.

శంక్రరావు ఇద్దర్నీ విన్నాడు. వాళ్ళని మాట్లాడనిచ్చాడు. పెద్ద వాళ్ళు తీర్పు చెప్పేటప్పుడు—''నిదానిస్తారుట. ఎంత బాగా తిప్పితే అంత తెల్లని తిప్పుడు బెల్లం వచ్చినట్టు—ఎంత బాగా నిదానిస్తే అంత చక్కని ''తీర్పు'' వస్తుందిట! వాళ్ళు అరుచుకుంటూ వాదించుకుంటారు. కొట్టుకునేటట్టుగా చేతులు తిప్పుతూ ఎదిరి పక్షం మీదికి వెళ్ళి వెనక్కి మరలుతుంటారు. ఏ్రటా పెద్దోడి ముందీ ఎదవ సివాలు'' అని గదమాయిస్తే నీళ్ళు జల్లిన నిప్పు కణికల్లా చల్లబడతారు. కాస్సేపటికో, కూస్సేపటికో పేనం సాలొస్తది. దాన్తో ఇరు పక్షాలూ న్యాయాధిపతి

సెప్టెంబర్ 20 విడుదల!

గానం కొందరినే అలరిస్తుంది. కానీ హృదయ గానం అందరినీ స్పందింపచేస్తుంది. జీవితంలో అనుభూతి, ప్రేమ, విలువ విషాదం అనేకరకాల రాగాలని తన కలంతో అతినాజూకైన బాణీలు పలికించిన ............

ఆంధ్రుల ఆరాధ్య రచయిత్రి

శ్రీమతి యద్దనపూడి సులోచనారాణిగారి

సరికొత్త నవల

హృదయగానం

వెల. 16.50

ఆమె మా ఇతర రచనలు

| | | | |
|---|---|---|---|
| దాంపత్యవనం | 15.00 | మధురస్వప్నం | 16.00 |
| నీరాజనం | 16.00 | సహజీవనం | 15.00 |
| స్నేహమయి | 12.00 | సంసారరథం | 10.00 |
| ఈ దేశం మాకేమిచ్చింది? | 15.00 | అనురాగ తోరణం | 10.00 |
| రాధాకృష్ణ | 13.00 | ప్రేమలేఖలు | 20.00 |
| కీర్తికిరీటాలు | 16.00 | పార్థు | 12.00 |

అన్నిపుస్తకాలషాపులలోనూ దొరుకుతవి.
వెల ఒకరూపాయి తగ్గించి M.O. పంపండి.
ఆరూపాయికి V.P.P పంపుతాము.

...క్వాలిటీ పబ్లిషర్స్.........
రామమందిరంవీధి, విజయవాడ-2


తీర్పు ఏదయినా సరేననే స్థితికి చేరుకుంటారుట!

మధ్యాహ్నం నించీ శంకర్రావు నిదానించాడు!

మడి గట్టుకోమని మూడో కబురు వచ్చాక, జనం వెళ్ళి పొమ్మని ఒత్తిడి చేశాక అతను లోపలికి వెళ్ళాడు. మడిబట్ట కట్టాడు. సంధ్యావందనం చేశాడు. "ఈ వేళ చేసిన పాపాలు క్షమించెయ్! రేపు చేయబోయే పాపాలకు జయం కలిగించెయ్" అంటూ గాయత్రిని ప్రార్థించాడు! ఒకమారెప్పుడో ధర్మరాజుని విడవాల్సివస్తే—"కట్టి ఇడిసిన బట్ట కట్టడే రాజు! ఆ ధర్మనందనుణ్ణి ఎడబాయులేనూ!"—అంటూ లక్ష్మీదేవి వాపోయిందిట! పొద్దు టొండిన కూర తినడనీ, పులుసు పోసుకోడనీ, చెల్లెల్ని చెయ్యెత్తి కొట్టడనీ...ఆవిడ చాలా చాలా ఇదయిందిట! ఎవరో ఒకరు అన్నీ అమరించుతుంటే, అవేవీ ఆయన స్వయంగా చేయ నవసరం లేకపోతుంటే, అదంతా ధర్మరాజు ఉత్తమ గుణ సంపన్నతగా భావించిందిట లక్ష్మీదేవి. అందుకే శంకర్రావు అవన్నీ శాస్త్రోక్తంగా అమలు చేయిస్తూ, "అమ్మో. ఆరు అగ్గిలాంటోరు" అని జనం కొనియాడగా, లక్ష్మీదేవిని తమ ఇంట్లో బంధించేసుకున్నాడు.

కార్యక్రమమంతా నిదానంగా పూర్తి చేసుకుని శంకర్రావు బయటకు వచ్చాడు. జనం పలచబడినా, ఇరుపక్షాలూ అక్కడే ఉన్నాయి. ఆయన పడక్కుర్చీలో నడుం జారేశాడు! బనీను జేబులోంచి చుట్టను తీసి, దానిని పరీక్షగా వాసన చూసి కొస కొరికి ఉమ్మేశాడు! ఆ తరువాత దాన్ని వెలిగించి ఒక పీల్చు పీల్చాడు! "ఇహ మొదలెట్టవచ్చు!" అన్నట్టు నిట్టూర్పు విడిచాడు.!

"అయితే, ఏమిటంటావోయ్!" సూకరాజుని అడిగాడు.

"నాదొక్కటే మాట, బాబయ్యా! ఆడు నా బొట్టినా నాడెంగా ఏలుకోలేడు! ఆడు యెట్టైన దేటయితే ఉందంటాడో సెప్పమనండి! అది ఆడి ఎదాన కొట్టేస్తాను. నా బిడ్డను వొగ్గేయ్ మనండి!'

"నా బొందిలో పేనం ఉండగా దాన్నొగ్గను, బాబయ్యా! ఇంకెప్పుడూ కొట్టొద్దంటే తవరి పాదా లట్టుకుని పెమాణం సేస్తాను" అన్నాడు అప్పల్నరసయ్య.

ఇంత తగువుకీ మూలమైన ధనలక్ష్మి—"ఆడదాన్ని ఎవురో ఒకరి ఒద్దికలో ఉండాల్సిన దాన్ని! పెద్దోరు, తవరెలా సెపితే అలా_ ఇనుకోవడమేగాని నాకేం తెలుస్తాది బాబయ్యా!"

సాధారణంగా ఏదయినా తీర్పు చెప్పవలసి వస్తే తనకుగానీ, తన వాళ్ళకుగానీ (భార్యాబిడ్డలు, కులం వాళ్ళు, డబ్బున్నతోటివాళ్ళు, ఇవుడిప్పుడే పైకి వస్తున్న వాళ్ళు—ఇలాంటి ప్రాధాన్యతాక్రమంలో) ఏమాత్రం లాభం వస్తుందో ఆలోచించవలసి వచ్చేది. ఈ తగవులకి ఆ ప్రశ్న లేదు! ఏదో తీర్పు యిచ్చెయ్యవచ్చు. పోతే వో బాధ ఉంది.

సూకరాజులూ, అప్పల నరసయ్యా ఎవరికి వారే స్వతంత్ర జీవనం గల వాళ్ళు! పట్నాలు తిరుగుతున్నవాళ్ళు! అటు కూలీలూ కారు. ఇటు చిన్న రైతులూ కారు. ఇద్దర్లో ఎవరూ తన మీదా, తన భూముల మీదా నేరుగా ఆధారపడిన వాళ్ళు కారు. అందువల్ల తన తీర్పు కాదనటానికి ఇద్దరికీ కొద్దిపాటి అవకాశముంది. అయినా, తన గుమ్మం ముందుకు వచ్చారు. వినక చస్తారా?

శంకర్రావు అలా తృప్తి పడ్డాక—'వాడు పంపనంటాడు. వీడు వదలనంటాడు. అది వీడి ఇష్టం అంటుంది. పద్ధతి ప్రకారం అది అలా అంటే మొగుడి దగ్గరకే పంపాలి! కాని ఇందులో ఏదో తబావతు ఉంది.' అనిపించింది.

అతనికి అలా అనిపించటానికి కొన్ని బలమయిన నమ్మకాలే కారణం.

వాళ్ళలో తల్లీ బిడ్డలకీ, మొగుడూ పెళ్ళాలకీ, అన్నా తమ్ముళ్ళకీ మధ్య అభిమానా లుంటాయంటే అతనికి నవ్వు వస్తుంది. అలాంటి అభిమానాలు కేవలం పెద్దవాళ్ళ సొంతం. ఇల్లూ వాకిలీ నగా నట్రా అమ్మో, అర్పో—తండ్రినీ తల్లినీ పెళ్ళాన్నీ పిల్లలనీ తగ్గని రోగమని నమ్మకంగా తెలిసున్నా ఆస్పత్రుల వెంట తిప్పటం పెద్దవాళ్ళకే చెల్లుతుంది. తన వాళ్ళ సరదాలకోసం, సంతోషాలకోసం దేన్నయినా త్యాగంచేసే దొడ్డబుద్ధి పెద్దవాళ్ళదే! అలగా వాళ్ళ మధ్య అవసరాలే గాని, అలాంటి అనుబంధాలు ఉండవు! ఎనభయ్యేళ్ళొచ్చిన ముసిలి వాళ్ళయినా కూలికి రానియ్యక పోతే కర్రో కంపో పోగెయ్యటాన్కి పంపుతారు. అయిదారేళ్ళు బొడ్డూడనివాళ్ళయినా పశువుల దగ్గర పెట్టేస్తారు. ఈ రాత్రి పెళ్ళి జేసుకొని రే పొద్దుటే కూలికి పంపేస్తారు. అలాంటి ప్రయోజనాలకోసమే వాళ్ళు కలిసుంటారు. పళ్ళరసాలే ఎరగని వాళ్ళ జబ్బులు తగ్గవు. తగ్గించాలని వాళ్ళు అనుకోరు. మగాడు చచ్చినా ఆడాళ్ళు చితికిపోరు. అందువల్ల ఆడవాళ్ళు కూడా మగాళ్ళు బ్రతకాలని భగవంతుణ్ణి వేడుకోరు - ఇదంతా

శంకర్రావు ఆలోచన, నమ్మకం.

ఈ గొడవనో ఆ అవసరం ఏమి టయుంటుందన్న చిక్కుముడి శంకర్రావుకు విడటం లేదు.

ఆరు బయట మంచాలు వేసి పక్కలు అమిర్చే వాకిలి వచ్చి వో పక్క నించు న్నాడు. కాళ్ళు పట్టే మంగలి వో వారగా వీధిగోడను అనుకుని కునికి పాట్లు పడుతున్నాడు. శంకర్రావు లెమిలేచ్చేస్థితిలో లేడని పసిగట్టిన కొందరు "ఆలోసించి రేపు సెప్తారు అయ్యగారు! లెగండి" అంటూ కలగజేసుకున్నారు ఒకరూఒకరూ సెలవు తీసుకొని వెళ్ళిపోయారు.

క్షణాలలో పెద్ద మంచం ఆరు బయటికి వచ్చింది. బూరుగు దూది పరుపూ తెల్లటి పక్కా అమిరాయి.

బాబయ్యా మొగు డాడిదే హక్కు!"

శంకర్రావు వూ అని కూడా అనలేదు. మంగలి మరీదగ్గరగా వచ్చాడు.

"అసలు కత యేరే, బాబయ్యా!"

ఈసారి శంకర్రావు వెల్లకిలా తిరిగాడు.

"ఎలా మొదలయిందో ఏటో—ఆ పిల్ల సాలా సిన్నెలు నేర్చింది! పెళ్ళి కాకుండానే చెంచుబాబుగారి అల్లుడితో దొరికిపోయింది. ఆ రోజు దాని అదురుష్టం బాగుంది. ఆ బాబుకి దొరికిపోతే ఆయాల్టితో దానిపని సరి. కొడుకు ఎలా బోయినా వూరుకుంటారు గానీ అల్లుడు కతలు నడిపితే ఎవ రూరుకుంటారు, బాబయ్యా?"

". . . ."

బగమంతుడికే తెలియాల—ఆ తిరమాలి కంట్రాక్టరు లచ్చుం నాయుడుతో ఈ పిల్లని చూసామని పుట్టగింపులున్నాయి. ఆయన సోకుకి యీ గబ్బు కంపుదే గావాలా? ఏమో !!..."

శంకర్రావు దృష్టిలో కథ పూర్తి కాలేదు.

దాన్ని అతను ఇలా పూర్తి చేసుకున్నాడు.

అటు తండ్రీ ఇటు మొగుడూ దాని ఒళ్ళు అమ్ముకుని డబ్బు చేసుకుంటామనుకుంటున్నారన్న మాట! అందుకోసం తన్నుకు చస్తున్నారు!


"అదా ..." అన్నాడు శంకర్రావు.

కాళ్ళు పడుతూనే బాల్య యవ్వన గార్హస్థ్యాలను గడిపివేసి, వార్ధక్యం వణిగాడు — "అదెంత అలగాదయినా సిగ దరగ! నిగనిగలాడుతోందిరా! బేడ్డబ్బులు మనవి కాదని సబ్బు ముక్క కొని యిస్తే రాపోళ్ళ చిన్నదాన్లా తయారవుతుందిరా" అని.

సబ్బుబిళ్ళతో మసిని కడిగి మాణిక్యం వాడుకోటం అప్పట్లో నేర్చుకున్నాడు శంకర్రావు.

"అయితే—సబ్బుబిళ్ళతో సేవనవుతుం దేమిట్రా?" నవ్వాడు శంకర్రావు.

"రోజులు సాలా మారిపోయాయి బాబయ్యా! పెద్దోడూ ... భయం ... భక్తీ ... అన్నీ సచ్చిపోయాయి! పెద్దాయన కవురంపాడంటే పెళ్ళిలాగుండేది అపుడు. సబ్బుబిళ్ళల్తో యవ్వారాలు




శంకర్రావు నడుం వాల్చేక మంగలి తన కార్యక్రమంలోకి జొరబడ్డాడు. కాళ్ళ వేర్లు తీస్తున్నాడు. శంకర్రావు ఏదో చెబుతాడనీ తను వినవలసి ఉంటుందనీ జాగ్రత్త వహిస్తున్నట్లుగా ముంగాళ్ళ మీద కూర్చున్నాడు మంగలి.

శంకర్రావు చేతి వేళ్ళు అందించాడు.

పెద్దవాడి చేతివేళు కాలివేళ్ళకన్న ఘనమయినవి! అవి అందించటమంటే మనిషిని మరి కొంత దగ్గరకు రారా— అని పిలవడంట! అతని అంతరంగం మంగలికి అవగతమయింది.

అతనికి ఆలోచన కావాలి!

మంగలి నెమ్మదిగా అన్నాడు —

"రేపేం తీర్పిస్తారు, బాబయ్యా?"

"వూఁ:"

"ఎవరుమాత్రం ఏం చెప్తారు,

"ఇంక సెప్పేదేవుందండి!నరికేత్తాను సంపేత్తానని అరిసి అరిసి మొకరాజులు నవ్వగా సల్లారిపోయాడండి. వారం తిరక్కుండా అప్పల్నరసయ్యకు ముడెట్టేసాడు! వాడికి మొదట్లో పెళ్ళాం ఉండేదండి. ఈ దొట్టి సాతకాని యెదవండి. అది ఆగలేక నూతిలోబడి సచ్చిపోయింది. తవరికీ తెల్సుగదా! పెళ్ళయిన్నాత్రే ఈ పిల్ల పెద్ద గొడవ చేసింది. ఆడు పులీ, ఇది మేకా అనుకున్నారు. ఎలా సర్దుకున్నారో ఏటో! వో ఏడాది కొట్టుకుంటూనో తిట్టుకుంటూనో గడిపేసారు. ముసల్దానికీ దీనికీ ఎడ్డమంటే తెడ్డం అయింది. ఎంత సచ్చినా మగోడు గాదండీ! దీన్ని తన్నడం మొదలెట్టేడు. దాని బాబు అడ్డుకున్నాడు. నిజవో—అబద్దవో! ఆ

గడుపుతూన్న మంగలికి ఆ గొంతులో మెత్తూ, విరుపూ అర్ధమవాల్సినట్లే అర్ధమయింది.

మరింత చేరువగా జరిగి —

"ఇంకా సరయిన సెయ్యి పడలేదు బాబయ్యా! బిగి వొగ్గలేదు ఒళ్ళు! మనిషిలో కస తగ్గలేదు. సబ్బుబిల్ల పంపమంటా రేటి?"

ఆ బొంగురు గొంతులో వో రకమయిన నవ్వుంది.

ఆ సబ్బుబిళ్ళ పంపటంలో వో పాత కథ ఉంది.

చాలా ఏళ్ళ క్రితం ఈ శంకర్రావు కుర్రాయనగానూ, అతని తండ్రి పెద్దవారుగానూ, ఇదే మంగలి యవ్వనం వచ్చిన ముసిలాడిగానూ బ్రతుకులు గడుపుతున్నప్పుడు వో మారు శంకర్రావు నడవటం లేదు. పోతే ... సీరముక్కో ... పచ్చ వోటో ... కర్సు అవుతుందేగాని ఆళ్ళు మన్ని తప్పించుకు పోగ్రలా, బాబయ్యా!"

దండం చూపో, దానం యిచ్చో పుచ్చుకునే వస్తువు ధరపెట్టి అందుకోవలసి వస్తున్నందుకు — ఇబ్బందిగా చికాకుగా ఉన్నా —

పేదలపై పెద్దలకి గల అదుపులో స్వరూపం మారినా స్వభావ రీత్యా మార్పు రానందుకు —

శంకర్రావుకి బానే ఉంది.

మామూలుగానే శంకర్రావు 'సరే' అన్నాడు.

మామూలుగానే మంగలి నీరసంగా కదిలాడు. ★